శనివారం 15 మార్చి 2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 107

TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



☛పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు☛వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు☛నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం☛గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి ☛పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి☛పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

## సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

**అమరావతి అక్షరవిజేత మార్చ్ 14:** ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలన

వివరాలు 2లో

## కుంచనపల్లి జాతీయ రహదారిపై ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం






- అసెంబ్లీ గేటును తాకనీయమన్నారు...
- వందశాతం స్ట్రయిక్ రేటుతో సాధించి చూపాం
- ఎన్నికల్లో ఓడినా అడుగు ముందే వేసి చూపాం
- మనం నిలబడ్డం..టిడిపిని నిలబెట్టాం
- జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం



## 11 ఏండ్ల పోరాటం..11 స్థానాలకు వారిని

# పరిమితం చేశాం

**పిఠాపురం,అక్షరవిజేత మార్చ్ 14:** జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్ని..ఎన్నో కష్టష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని అన్నారు. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కళ్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం శివారులోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో ఆయన ప్రసంగించారు. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటే అది జనసేన పవర్ అని అన్నారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ వివరించారు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ

వివరాలు 2లో

## శరవేగంగా అమరావతి

# పునర్నిర్మాణం

☛ప్రారంభ పనులకు ప్రధాని మోడీకి ఆహ్వానం




**అమరావతి,అక్షరవిజేత మార్చ్ 14:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. గతంలో నిలిచిపోయిన రాజధాని అమరావతి పునఃనిర్మాణంపై దృష్టి పెట్టింది.. ఇప్పటికే అన్ని అడ్డంకులను అధిగమించి.. రాజధాని పనుల ప్రారంభానికి సిద్ధం అవుతోంది.. ఈ నేపథ్యంలో అమరావతి పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీని ప్రభుత్వం ఆహ్వానించింది.. మొన్న ఢిల్లీ టూర్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించారు.. ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఉండడంతో ప్రధాని నరేంద్ర మోడీ చేత మళ్లీ రాజధాని ప్రారంభోత్సవం చేయిచాలనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు.. దీని కోసం వచ్చే నెలలో రెండు తేదీలను పరిశీలిస్తోంది ఏపీ ప్రభుత్వం.. అయితే, ప్రధాని మోడీ ఇచ్చే అపాయింట్‌మెంట్ ప్రకారం.. అందులో ఏదో ఒక డేట్ ఫిక్స్ అవుతుందంటున్నాయి ప్రభుత్వ వర్గాలు భావిస్తు న్నాయి. మొత్తంగా వచ్చే నెల మూడో వారంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందంటున్నాయి ఏపీ ప్రభుత్వ వర్గాలు.. రాజధాని అమరావతి ప్రాంతంలో నవ నగరాల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది.. స్పోర్ట్స్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీల్లో ఏదో ఒకటి ప్రధాని నరేంద్ర మోడీచే శంకుస్థాపన చేయించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది.. కాగా, రాజధాని అమరావతిలో మొత్తం రూ. 64,721 కోట్లతో 73 పనులను అంచనా వేసింది ఏపీ ప్రభుత్వం.. ఆ 73 పనుల్లో 63 పనులకు టెండర్లు పూర్తి చేశామని ఇప్పటికే మంత్రి నారాయణ వెల్లడించారు.. వాటి విలువ రూ. 39,678 కోట్లని తెలిపిన విషయం విదితమే.. అమరావతి నిర్మాణాలపై అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన ఆయన.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల భవనాల నిర్మాణాలు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని.. సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపి సంస్థలకు

వివరాలు 2లో



## మంగళగిరి రూపురేఖలు మారుస్తా...

- అభివృద్ధి పనులతో అద్దంలా తీర్చిదిద్దుతా
- గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్న మంత్రి లోకేశ్

**గుంటూరు,అక్షరవిజేత మార్చ్ 14:** ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనను గెలిపించిన మంగళగిరి వాసులకు జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలను రానున్న వంద రోజుల్లో ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. భూగర్భ డ్రైనేజీ, నడుమూరు ఫ్లై ఓవర్ పనులు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు.

వివరాలు 2లో



## శ్రీనివాస కళ్యాణోత్సవంలో పాల్గొనాలని

# సీఎంకు టీటీడీ ఆహ్వానం

**తిరుమల,అక్షరవిజేత మార్చ్ 14:** అమరావతిలో వేంకటపాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవంలో పాల్గొనాలని సీఎం చంద్రబాబు కు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆహ్వాన పత్రికను అందజేశారు. శుక్రవారం విజయవాడ ఉండవల్లిలో టీటీడీ బోర్డు సభ్యులు, ఈవో జె. శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకన్న చౌదరి ఆహ్వానం పత్రికను అందజేశారు.అనంతరం ఏపీ రాష్ట్ర హెచ్‌ఆర్డీ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇద్దరికి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎం ఎస్ రాజు, నన్నపనేని సదాశివరావు, ముని కోటేశ్వరరావు, ఆర్ ఎన్ దర్శన్, ఎం.శాంతారామ్, తమ్మిసెట్టి జానకి దేవి, సుచిత్ర ఎల్లా, ఎస్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకోకుంటే జగన్‌కు పట్టిన గతే...

కనీసం ప్రతిపక్షహోదా కూడా దక్కలేదు
ప్రజల సంక్షేమమే పవన్ కళ్యాణ్ లక్ష్యం
రాబోయే 20 ఏళ్లలో ఏపి స్వర్ణయుగం సాధిస్తుంది
పిఠాపురం జనసేన జయకేతన సభలో నాగబాబు



**పిఠాపురం,అక్షరవిజేత మార్చ్ 14:** జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై సెటైర్లు వేశారు. జనసేన పార్టీ 12వ వార్షికోత్సవాలు శుక్రవారం పిఠాపురంలో జరిగాయి. ఈ సందర్భంగా నాగబాబు బహిరంగసభలో

వివరాలు 2లో

# కుంచనపల్లి జాతీయ రహదారిపై ప్రమాదం

**- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం**




**భీమవరం,మార్చ్ 14:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంట్రో కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన వారు భోగెళ్ళ వెంకట సత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే మృతి చెందగా, వారి కుమార్తె నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి మండపేటలోని ఏడిదకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని.. దర్యాప్తు ప్రారంభించారు.

## శరవేగంగా అమరావతి పునర్నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

లేఖలు ఇస్తామని పేర్కొన్నారు.. మొత్తంగా అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్, ఏడీబీ రూ. 13,400 కోట్లు ఇవ్వడానికి అనుమతి ఇచ్చాయని.. కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రూ. 5 వేల కోట్లు, హడ్కో నుంచి రూ. 11 వేల కోట్లు అనుమతివచ్చిందని తెలిపారు.. ఇక, కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ కింద రూ. 1560 కోట్లు ఇస్తుందని కూడా మంత్రి నారాయణ వెల్లడించిన విషయం విదితమే..

## మంగళగిరి రూపురేఖలు మారుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

ఎర్రబాలెంలో జైనుల ఆధ్వర్యంలో నిర్మించిన భగవాన్ మహవీర్ గోశాలను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. హోలీ సందర్భంగా చిన్నారులకు లోకేశ్ రంగులు పూశారు. అనంతరం రమేశ్ జైన్ ఆధ్వర్యంలో నారా లోకేశ్, పెమ్మసాని చంద్రశేఖర్‌ను మార్వాడీలు ఘనంగా సన్మానించారు. మంత్రి లోకేష్ మంగళగిరి అభివృద్ధి పనులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న వంద రోజుల్లో మంగళగిరి ప్రజలు ఊహించని రేంజ్ లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. రహదారులు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించారు. మంగళగిరి ప్రజల రుణం తీర్చుకుంటానని.. రాబోయే ఐదేళ్లలో మంగళగిరి రూపు రేఖలు మారుస్తానని తెలిపారు. మంగళగిరి ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత తన మీద ఉందన్నారు. గత ప్రభుత్వం మంగళగిరిని పట్టించుకోకుండా అన్యాయం చేసిందన్నారు. రాబోయే వంద రోజుల్లో మంగళగిరిని పూర్తిగా మార్చేస్తామని వివరించారు. విద్యాశాఖలో తాము చేస్తున్న మార్పులు చూసి అంతా మెచ్చుకుంటున్నట్టు తెలిపారు. ఏపీలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యం అని.. ఏ ప్రాంతం మీద తమకు వివక్ష లేదన్నారు. తమకు గొప్పలు చెప్పుకునే అలవాటు లేదని.. రాబోయే రోజుల్లో ఏపీ రాజధాని పనులు చాలా వరకు పూర్తవుతాయన్నారు.

## నోరు అదుపులో పెట్టుకోకుంటే జగన్‌కు పట్టిన గతే...

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆరోపించారు.మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ లాంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నారని ఎద్దేవా చేశారు. మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలని సూచించారు. గత 9 నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిందని అన్నారు. విజయం వెనుక పవన్‌కల్యాణ్ పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా పిఠాపురం ప్రజలు, జనసైనికులకు రుణపడి ఉంటామని స్పష్టం చేశారు.పవన్ పుట్టేటప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదని అన్నారు. ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్ అని కొనియాడారు. పవన్‌లా గొప్ప వ్యక్తి కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలని పిలుపునిచ్చారు. వచ్చే రెండు, మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తని అన్నారు. తనకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన పవన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.జనసైనికుడిని అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నానని పేర్కొన్నారు. నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఏం జరుగుతుందో చూశామని వైసీపీ గురించి అన్నారు. గత ఎన్నికల్లో నోటిదురుసు ఉన్న నేతకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని విమర్శించారు.



## సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతో పాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదవులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచిం చారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు.

# 11 ఏండ్ల పోరాటం..11స్థానాలకు వారిని పరిమితం చేశాం

(మొదటి పేజీ తరువాయి)

అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడతామని ప్రకటించారు. . కరెంట్ షాక్ కొట్టి చావుబతుకుల్లో ఉంటే కొండగట్టు అంజన్న ప్రాణం పోశాడు. దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యా. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. మిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలి. జనసేన సభకు వచ్చి సినిమాల గురించి మాట్లాడవద్దు. ఎందుకంటే.. ఇక్కడున్న జనసైనికులంతా ప్రాణాలకు తెగించి వచ్చారు. 450 మంది జనసైనికులు సినిమాలను కాదు.. సిద్ధాంతాలను నమ్మి చనిపోయారు. వారి గౌరవం కోసం ఇక్కడ సినిమాల గురించి మాట్లాడవద్దని చెబుతున్నని అభిమానులను సుతిమెత్తగా వారించారు. అనేక ఇబ్బందులు పడి 11 ఏళ్లు పార్టీని నడిపా. మన పార్టీకి 11వ సంవత్సరం.. వాళ్లను 11 సీట్లకు పరిమితం చేశాం. నేను రాజకీయాల్లోకి వచ్చేందుకు సినిమా ఉపకరణం మాత్రమే. ఖుషీ సినిమా చూసి గద్దరన్న నన్ను ప్రోత్సహించారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు నన్ను ఎంతో ప్రభావితం చేశారు. సగటు మధ్యతరగతి మనిషిగా బతకడమే నా కోరిక. చంటి సినిమాలో మీనాను పెంచినట్టు నన్ను పెంచారు. అలాంటి నేను సినిమాలు చేస్తానని, రాజకీయాల్లోకి వస్తానని ఎవరూ ఊహించి ఉండరు. నేను డిగ్రీ పూర్తి చేసి ఎస్ఐను కావాలని మా నాన్న అనే వారు. బయటకు వెళ్తే ఏమవుతానో అని మా ఇంట్లో నిత్యం భయపడేవారని పవన్ అన్నారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? పార్టీ పెట్టాలంటే నాన్న ముఖ్యమంత్రి, మామయ్య కేంద్ర మంత్రి అయ్యుండాలా? బాబాయిని చంపించి ఉండాలి అని ఎక్కడా రాసిలేదు కదా? దశాబ్దం పాటు పార్టీని నడిపానంటే.. వ్యక్తిగత జీవితం నుంచి ఆరోగ్యం వరకు ఎంతో కోల్పోయా. అయినా.. ఈ జయకేతనం సంతృప్తి నిచ్చింది. సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో అన్నారు. వ్యక్తిగా ఎదగాలి, అధికారమే ముఖ్యం.. దాని కోసం గూండాలను వాడుకుంటాం.. హత్యలు చేయిస్తాం. రూ.వేల కోట్లు దోచేస్తాం. కులాల మధ్య చిచ్చు పెడతాం.. కోడికత్తిని వాడుకుంటాం. తద్వారా లాభపడతామన్నది ఇంకో పద్ధతి. నేను అలాంటివి ఎంచుకోలేదు. సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే దేశం కోసం నిలబడే యువత రావాలి అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కనీసం వందమందిని ఎంపిక చేసి దేశం కోసం తయారు చేస్తామని అన్నారు. ఇక పవన్ కళ్యాణ్ ప్రసంగం ఆద్యంతం ఉద్వేగంగా, ఉత్తేజపూరితంగా, దేశం కోసం తానో సైనికుడిని అన్న తీరుగా సాగింది. ఓ రకంగా చెప్పాలంటే జనసేన జయకేతనం సభలో పవన్ కళ్యాణ్ గర్జించారు. ఈరోజు జయకేతనం ఎగుర వేస్తున్నాం. అలాగే తెలంగాణపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన జన్మ స్థలం తెలంగాణ అయ్యింది.. కర్మ స్థలం ఆంధ్రప్రదేశ్ అయ్యింది. కృష్ణమాచార్య మాటలు.. మాకే కాదు.. మన ప్రజలకు ఊతమిచ్చాయి. నా గుండె లోత్తుల్లో నుంచి మీ అందరికీ ధన్యవాదాలు. మూగబోయిన కోటి మంది తమ్ముళ్ల గళాన్ని వినిపించిన నా తెలంగాణా కోటి రతనాల వీణ. అలాంటి కోటి ధివిటీల కాంతి జ్యోతి తెలంగాణా. ఆనాడు కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాకు చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి ఆశీస్సులు.. నన్ను ప్రేమించే ప్రజల దీవెన నాకు ఊపిరి ఇచ్చింది. అలాంటి తెలంగాణ బిడ్డలందరికీ నా హృదయపూర్వక వందనాలు. బండెనక గట్టి.. పదహారు బండ్లు కట్టి.. అంటూ కాళ్లకు గజ్జె కట్టి.. చేతికి కర్ర పెట్టి.. ఆటని, పాటని ఆయుధంగా మలిచిన వాడు.. యువతలో స్ఫూర్తిని నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తమ్ముడు అని ఆప్యాయంగా పలకరించే.. మన దగ్గర లేని నా గద్దరన్న. మా ఆడపడుచులు, వీర మహిళల స్ఫూర్తి, పోరాటాన్ని నేను మరువను. మీరంతా రాణి రుద్రమలు.. జనసేన వీరమహిళలు.. అందరి క్షేమం కాంక్షించే సూర్య కిరణాల లేలేత కిరణాలు. తేడా వస్తే కాల్చి ఖతం చేసే లేజర్ భీమ్‌లు.. మా జనసేన వీర మహిళలు అంటూ తన ప్రసంగంలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపారు పవన్ కల్యాణ్.తన ప్రసంగం సందర్భంగా పవన్ కల్యాన్ భారత్ మాతాకీ జై అని నినదించారు. నేడు హెలీ పండుగ.. మైత్రిని పంచే పండుగ. చెడు పోయింది.. మంచి వచ్చింది అని ఉత్సవం చేసే పండుగ. మన జయకేతనం ఎగుర వేసిన రోజు.. హెలీ రావడం యాధృచ్చికం కాదు.. భగవంతుని నిర్ణయం. తమిళనాడు షణ్ముఖ్ యాత్రకు వెళితే.. నాపై ఎంతో ప్రేమ చూపించారు. తమిళనాడు ప్రజలందరికీ మనస్ఫూర్తిగా నా నమస్కారాలు. మహారాష్ట్ర వెళితే.. సినిమా పరంగా కాకుండా రాజకీయ పరంగా కూడా నాపై అబిమానం చూపారు. ఎన్డీయే కూటమి కోసం అక్కడ ప్రచారం చేయగా.. 95శాతం విజయం సాధించాం. కర్నాటకలో కూడా నా మీద ప్రేమ చూపించేవాళ్లు ఎంతో మంది ఉన్నారు. బహుభాషా ప్రావీణ్యం ఎంతో మంచిది అన్న పవన్.. భారత్ మాతాకీ జై అని నినదించారు. 2009 లో ప్రజారాజ్యంతో నా రాజకీయం ప్రారంభమైంది. కానీ 2003 లో నా తండ్రికి చెప్పా.. నేను రాజకీయాల్లోకి వస్తా అని. నేను సమాజం మీద బాధ్యతతో ఆలోచించా. సినిమాల పరంగా ఎదగాలని అనుకోలేదు. నా ఖుషీ సినిమా చూసి.. గద్దర్ మా అన్నయ్యల ద్వారా నన్ను కలిశారు. ఏ మేరా జహా అనే పాటలో నా సీన్స్ చూసి.. నన్ను గద్దర్ అభినందించారు. ఆ తర్వాత మా ఇద్దరి మధ్య అన్నదమ్ముల అనుబంధం ఏర్పడింది. 2006 లో ఢిల్లీ నుంచి ఒక ప్రొఫెసర్ వచ్చి రాజకీయాల్లోకి వస్తారా అని నన్ను అడిగారు. నాకు అప్పుడు రాజకీయాలపై అవగాహన లేదని, మెచ్యూరిటీ వచ్చాక వచ్చి కలుస్తా అని చెప్పాను. ఆ వ్యక్తిని ఇప్పటికీ అప్పుడప్పుడు కలుస్తూ ఉంటాను. ఆయనే ప్రొఫెసర్ శ్రీపతి రాముడు గారు. నన్ను సినిమాల్లో చూసి ఓజీ అంటున్నారు. నేను సమాజం కోసం ఆలోచన చేసే ఇటువంటి వారిని చూస్తాను. అణగారిన వర్గాల కోసం పని చేసే వ్యక్తి మన ప్రొఫెసర్ గారు. నా గుండెల నుంచి ప్రొఫెసర్‌కి ప్రేమను మాత్రం ఇవ్వగలను.. అంటూ సన్మానించిన పవన్ 11 సంవత్సరాల క్రితం పార్టీ పెట్టినప్పుడు ఒక్కడినే.. ఈ 11 యేళ్లల్లో నేను పడ్డ కష్టాలు, బాధలు ఏమిటో కొంతైనా మీతో పంచుకుంటాను. మీ అందరినీ గుండెల్లో పెట్టుకున్నాను..

# సెకీ ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గం


- అవినీతికి పాతరేయకుండా పెద్దపీట వేస్తా
- సిఎం చంద్రబాబు తీరుపై సిపిఎం మండిపాటు



**విజయవాడ,మార్చ్ 14:** లక్షా పదివేల కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపే అవినీతికర సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ మరోసారి డిమాండ్ చేసింది. ఒప్పందాన్ని రద్దు చేయబోమని, కొనసాగిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు గతంలో వైసిపి ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) ద్వారా అదానీ సంస్థల నుండి 7 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని చేసుకున్నది. ఆనాటి ప్రభుత్వ పెద్దలకు 1750 కోట్ల రూపాయల ముడుపులిచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు అమెరికా కోర్టులలో సాక్షాధారాలతో విచారణ జరుగుతున్నది. అనేక ఆధారాలు బట్టబయలు అయ్యాయి. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి కేంద్రం అండతో రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం చేసే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాల్సిన కూటమి ప్రభుత్వం రద్దు చేయకపోగా కొనసాగించడం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఆమోదించడమే అవుతుంది. గత కొద్ది నెలలుగా ఆలోచిస్తున్నామని, న్యాయ నిపుణులతో మాట్లాడుతున్నామని సన్నాయి నొక్కులు నొక్కిన ముఖ్యమంత్రి నేడు బహిరంగంగా ఒప్పందం కొనసాగిస్తామని ప్రకటించడం శోచనీయం. ఒప్పందం రద్దు చేస్తే పెనాల్టీలు కట్టవలసి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పటం వాస్తవ విరుద్ధం. ప్రపంచంలో శ్రీలంక, బంగ్లాదేశ్ తో సహా అనేక దేశాలు అదానీ సంస్థలతో ఒప్పందాలు రద్దు చేసుకున్నాయి. కూటమి ప్రభుత్వం కూడా అనేక కాంట్రాక్టులను తిరగ దోడిరది. కానీ కేంద్రానికి, అదానీకి లొంగిపోయి ఈ ఒప్పందాన్ని కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ రంగానికి తీరని హాని కలిగిస్తుంది. ఒప్పందాన్ని రద్దుచేసి ప్రజల్లో విశ్వాసం కల్పించాల్సింది పోయి కార్పొరేట్లకు విశ్వాసం కల్పించే చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం సిగ్గుచేటు. అదానీ ఒప్పందం విషయంలో కేంద్రంలోని బిజెపి గతంలో ప్రభుత్వంలో వున్న వైసిపి, నేడున్న టిడిపి, జనసేన కూటమి ఒకే దారిలో నడుస్తున్నాయి. అవినీతిని బయటికి తీస్తానన్న ముఖ్యమంత్రి గత ప్రభుత్వ అవినీతిని కాపాడటానికి పూనుకోవటం వారి ద్వంద వైఖరికి నిదర్శనం. ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని గతంలో ప్రతిపక్షంలో ఉండగా నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిల్ కూడా వేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాట మార్చి ఆదానీ, జగన్మోహన్ రెడ్డి అవినీతిని కాపాడుతున్నది. మరోవైపు నిన్న శాసన సభలో లోకేష్ జగన్ అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలి. రాష్ట్రానికి హానిచేసే అదానీ, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి. అవినీతి ఒప్పందాలపై విచారణ చేయాలని‘ సిపిఐ(యం) డిమాండ్ చేసింది.

# జనసేన ఆవిర్భావ దినోత్సవం

- శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్



**అమరావతి, మార్చ్ 14:** జన’సేవా’ నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతోన్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, పార్టీ ముఖ్య నాయకులకు, జనసైనికులకు సామాజిక మాధ్యమం ’ఎక్స్’ వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. ‘జనసేన 12వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ అన్నకు అభినందనలు. జనసేన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఏపీ ఆర్థిక, సామాజిక వృద్ధికి జనసేన నిబద్ధత ప్రశంసనీయం. రాష్ట్ర పురోగతి, శ్రేయస్సులో జనసేనపాత్ర అందరికీ ఉజ్వల భవిష్యత్తును ప్రేరేపిస్తుంది‘ అని ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన ఆవిర్భావ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి జనసైనికులు తరలి వచ్చారు. దీంతో పిఠాపురం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.

# పిసినికాడ బి.ఆర్.టి కాలనీలో జనసేన ఆవిర్భావ వేడుకలు



**అక్షర విజేత అనకాపల్లి::** అనకాపల్లి మండలం పిసినికాడ బి.ఆర్.టి కాలనీ లో జనసేన పన్నెండవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలును పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆద్వర్యంలో అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి భీమరశెట్టి రాంకి నియోజకవర్గం బారి బైకు ర్యాలీ నిర్వహించారు,

కార్యక్రమంలో పిసినికాడ ఉపసర్పంచ్ బెజవాడ చంద్రకళ,మస్తాన్,బుద్ద సత్యనారాయణ,మళ్లీ శివ(గోల్డ్ శివ) సిరసపల్లి మురళి, అల్లు అప్పారావు,బుద్ద మోహన్,అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రహదారికి మరమ్మత్తులు

**మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**హర్ష వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (పెంటపాడు)** గత 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామస్తుల కల నేటికీ నెరవేరింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే బొలి శెట్టి శ్రీనివాస్ పడమర విప్పర్రు రహదారికి సుమారు 60 లక్షల రూపాయలతో మరమ్మతులు చేపట్టారు. గోతులు గోప్పులతో అధ్వానం గా ఉండే రహదారిపై ప్రయోగిం చాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవాం మని గ్రామస్తులు వాహన చోటుకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడి రోడ్డు మరమ్మతు పనులు చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా వారు ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం నాయకులు పసల అచ్యుతం, చిన్నమిల్లి బాబి, కాంట్రాక్టర్ కాళ్ళ గోపికృష్ణ, చాపల రమేష్, బైనపాలపు ముఖేష్ పాల్గొన్నారు.

# తరలి వెళ్లిన జన సైనికులు





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం):**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజ వర్గంలోని చిత్రాడలో నిర్వహించే జనసేన ఆవిర్భావ దినోత్సవం తాడేపల్లి గూడెం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో జనసైనికులు వీర మహిళలు కార్యకర్తలు అభిమానులు శుక్రవారం తరలి వెళ్లారు.ఈ సంద ర్భంగా జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ 12 ఏళ్ల జనసేన కష్టం ఈనాడు ఫలించిందని అధికారం చేపట్టాక నిర్వహించే మొట్టమొదట జయప్రదం చేయాలని కోరారు. ప్రశ్నించే స్థాయి నుంచి సమస్యను పరిష్కరించే స్థాయికి పార్టీ ఎదిగింది అన్నారు. నియోజక వర్గం నుంచి 300 కార్లు 40 బస్సుల్లో జన సైనికులు జయకేతనం సభకు వెళ్లారన్నా రు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి,గూడెం మండల అధ్యక్షులు కడప ప్రసాద్, మైలవరపు రాజేంద్రప్రసాద్,పాలూరి వెంకటే శ్వరరావు, కేశవభట్ల విజయ్, మద్దాల మణికుమార్, పై బోయిన వెంకటరామయ్య, రౌతు సోమరాజు,నీలపాల దినేష్,బైన పాలేపు ముఖేష్, యంత్రపాటి రాజు, చాపల రమేష్, నల్లగంచు రాంబాబు, గుండు మోగుల సురేష్, కాళ్ల గోపికృష్ణ, పిడుగు రామ్మోహన్, కసిరెడ్డి మధులత, మధు శ్రీ నాయుడు పాల్గొన్నారు.

# సగర భగీరథ యూత్ ప్రసాదాలు పంపిణీ...



**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి దివ్య రథోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సగర భగీరథ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ సుమారు 20వేల మంది భక్తులకు పానకము, వడపప్పు, మజ్జిగ పంపిణీ చేసామన్నారు. 18 సంవత్సరాల నుంచి ప్రతి బ్రహ్మోత్సవాల్లో ప్రసాదాలు పంపిణీ చేసే మాదిరిగానే, ఈ ఏడాది కూడా యూత్ తరఫున ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో యూత్ ఆధ్వర్యంలో మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు నక్కా నరసింహారావు, ముద్రబోయిన దుర్గారావు, కటారి నాగరాజు, నక్కా మహేష్, కలవకోల్లు గోపి, నక్కా కృష్ణ, గండికోట మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించాం















**ఉగాది తర్వాత మొదటి విడతగా 5వేల మందికి ఇళ్ల పట్టాలు!**
**స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం**
**మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం**
**యర్రబాలెంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహావీర్ గోశాలను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి :** నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహావీర్ గోశాలను, నూతన సముదాయాలను మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. శ్రీ భగవాన్ మహావీర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాలమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. జైన్ సోదరులు యర్రబాలెం గ్రామంలో గత 25 ఏళ్లుగా గోశాల నిర్వహిస్తున్నారు. రెండు ఆవులతో మొదలైన గోశాల 450 ఆవులకు చేరింది. వారికి అండగా నిలబడేందుకు, వారిని ప్రోత్సహించేందుకు, వారు చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసేందుకు నేను, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఇక్కడకు రావడం జరిగింది. జైన్ సోదరులు చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మంగళగిరిలో ఆవులన్నీ రోడ్లపై తిరిగే పరిస్థితి. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. ఓ వైపు శ్రీ భగవాన్ మహావీర్ గోశాల, మరోవైపు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కూడా గోశాలను తిరిగి ప్రారంభించడం జరిగింది. మంగళగిరి పట్టణంలో ఆవులు వీధుల్లో తిరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. గోశాలలు పెడితే బాగుంటుందనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

### మంగళగిరిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించాం

మంగళగిరి నియోజవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల సమయంలో కోరాను. అప్పుడే అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. ఏపీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మంగళగిరిలో నాకు మెజార్టీ ఇవ్వడం జరిగింది. రాష్ట్రస్థాయిలో మూడో అత్యధిక మెజార్టీ సాధించాను. ప్రజలు నన్ను దీవించారు. నా గౌరవం నిలబెట్టారు. వారికి నేను రుణ పడి ఉంటాను. మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది.

### మొదటి విడతలో 5వేల మందికి ఇళ్ల పట్టాలు అందిస్తాం

ప్రభుత్వ, కొండ పోరంబోకు, చెరువు, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి ఇంటిపట్టాల కోసం ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. నిన్న గురువారం మొదటి పట్టా ఇప్పటంలో జనరేట్ అయింది. మొదటి విడతలో సుమారుగా 5వేల మందికి ఉగాది తర్వాత ఇళ్ల పట్టాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. రెండో విడత, మూడో విడతలో మిగిలిన ఇళ్ల పట్టాలు అందిస్తాం. కాలువలు, అటవీ భూముల్లో ఇళ్ల పట్టాలకు కొంత సమయం పడుతుందని ఆనాడే చెప్పాను. కేంద్రమంత్రి పెమ్మసాని సహకారంతో రైల్వే మంత్రి గారిని కలిసి రైల్వే భూములు క్రమబద్ధీకరించాలని కోరినప్పుడు సానుకూలంగా స్పందించారు. ఇందుకు పెమ్మసాని గారి కృషి ఎంతో ఉంది. నిడమర్రు గేటువద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయంలో కూడా పెమ్మసాని గారు చొరవ తీసుకున్నారు. త్వరలో పనులు ప్రారంభించబోతున్నాం. ఇళ్ల పట్టాల విషయంలో మహానాడు ప్రాంతంలో రీటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రజలు కోరారు. ఇప్పటికే నిధులు కేటాయించాం. డిజైన్ పనులు జరుగుతునాయి 4 లైన్ల రోడ్డు కూడా నిర్మిస్తాం.

### నియోజకవర్గంలో 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం

పార్క్ లు, చెరువులు, స్మశానాలు, కమ్యూనిటీ భవనాలు, రైతు బజార్లు, బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.. ఇలా దాదాపు 100 అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని డిజైన్లు పూర్తయ్యాయి. టెండర్ దశకు వచ్చాయి. ఏప్రిల్, మే మాసంలో పూర్తిచేసి భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్ పైప్ లైన్, గ్యాస్, పవర్ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఏపీలో ఎన్నడూ జరగనివిధంగా పనులు చేస్తాం.

### స్వర్ణకారులను ఆదుకుంటాం

మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటుచేస్తాం. భూములు కూడా పరిశీలించడం జరిగింది. డిజైన్ వర్క్ జరుగుతోంది. స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వారికోసం కార్పోరేషన్ ఏర్పాటుచేశాం. ఈ బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగింది. స్వర్ణకారులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పట్టాలు అందించిన తర్వాత ఇళ్లు లేని వారికి జీప్లస్-3 విధానంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని చంద్రబాబు గారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కేంద్రంలో మోడీ, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి గారు, ఉపముఖ్యమంత్రి పవనన్న, నేను కలిసికట్టుగా మంగళగిరి అభివృద్ధి కోసం కష్టపడతాం. ప్రజలకు ఇచ్చిన హామీలను పద్ధతిప్రకారం నెరవేరుస్తాం. ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న చోట సొంత నిధులు ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోంది.

### మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం

మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను 8 నుంచి 12 నెలల్లో పరిష్కరిస్తాం. సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తిచేసిన తర్వాత ఈ-11, ఈ-13, వెస్ట్రన్ బైపాస్ ను జాతీయ రహదారికి అనుసంధానిస్తాం. సీతానగరంలో రీటైనింగ్ వాల్, 4లైన్ల రోడ్డు నిర్మిస్తాం. కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ట్రాఫిక్ మేనేజ్ మెంట్ డిజైన్ రూపొందిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ ప్రసాదం కార్యక్రమం కింద మంగళగిరిలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తాం. మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారణాసిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తాం. ప్రస్తుతం ప్రణాళిక దశలో ఉన్నాం. రోడ్లు, వసతి సౌకర్యం కల్పించడంతో పాటు ఆడిటోరియం నిర్మిస్తాం.

### కక్షసాధింపులు ఉండవు

కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపులకు పాల్పడటం లేదు. చట్టాలను ఉల్లంఘించిన వారిపైనే చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. వీసీల నియామకంలో పారదర్శకంగా వ్యవహరించాం. గతంలో తప్పుచేసిన వీసీలను వదిలిపెట్టం. గత వైసీపీ ప్రభుత్వం అమరావతిని సర్వనాశనం చేసింది. డీవాటరింగ్ కే మాకు సమయం పట్టింది. అమరావతిలో పనులకు సంబంధించి టెండర్లు పూర్తయ్యాయి. ఏప్రిల్ లో పనులు ప్రారంభిస్తాం. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీలో పసుపు దగ్ధంతో రైతులకు రూ.40 కోట్ల నష్టం కలిగింది. వచ్చే రెండు వారాల్లో పసుపు రైతులకు పరిహారం అందిస్తామన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రి సామర్థ్యాన్ని 60శాతం నుంచి 100శాతానికి పెంచుతామని చెప్పారు.

### జైనులకు అండగా నిలబడతాం:మంత్రి లోకేష్

అంతకుముందు గోశాల నిర్వాహకులు ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ గోసేవ చేస్తే దేవుడికి సేవచేసినట్లే కనిపించే దైవం గోమాత. గోసంరక్షణ అనేది మనందరి బాధ్యత. నేను మంత్రి అయిన తర్వాత మంగళగిరి లక్ష్మీ నరసిం హస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోశాలను తిరిగి ప్రారంభిం చాం. ఆవు పాలు చాలా ఆరోగ్యకరం. శ్రీ భగవాన్ మహావీర్ గోశాల ఆధ్వర్యంలో మరో రెండు గోశాలలను ప్రారంభించడం ఆనందంగా ఉంది.అందరం కలిసికట్టుగా గోసంరక్షణకు కృషిచేదామని చెప్పడం చాలా మంచి మాట. దానిని ఆచరణలో పెట్టడం అభినందనీయం. కూటమి ప్రభుత్వంలో గోసంరక్షణకు కృషిచేస్తున్నాం.గోకులం, గోశాలలను పెద్దఎత్తున ఏర్పాటుచేయాలని మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం జైనులకు అండగా నిలబడుతుంది. మీరు అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సేవ మీ రక్తంలోనే ఉంది. మీకు అండగా నిలబడాల్సిన బాధ్యత తమపై ఉందని,జైనులకు ఏ సమస్యలున్నా పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు. కార్యక్రమం అనంతరం మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.శివయ్య చల్లని చూపుతో ప్రజలందరూ బాగుండాలి

# మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్యరథోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్



**గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు పాల్గొన్నారు.**





**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి :** వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు నిర్వహించిన మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. జై నారసింహ,గోవింద నామస్మరణల మధ్య రథాన్ని లాగారు. స్వామివారి దివ్యరథో త్సవాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పురవీధులు భక్త జనప్రవాహంతో కిక్కిరిసి పోయాయి.రథాన్ని లాగేందుకు అందరూ పోటీ పడ్డారు. అర్చకులు స్వామివారికి హారతి ఇచ్చి దివ్య రథోత్సవాన్ని ప్రారంభించారు.అంతకుముందు స్వామివారి రథోత్సవంలో పాల్గొనేందుకు దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ అధ్యక్షులు దాసరి నాగరాజు



**అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి :** సెంట్రల్ నియోజకవర్గంలో గల 27వ డివిజన్లో దుర్గాపురంలో పసుపులేటి వారి వీధిలో అధ్యక్షులు దాసరి నాగరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా బొలిశెట్టి వంశీ, తెలుగుదేశం నాయకులు నవనీతం సాంబశివరావు, కొండపల్లి రూప్ కుమార్, బందారుకొండ దాసరి జయరాజు,రవణమ్మ,జనసేన డివిజన్ నాయకులు రాజనాల శ్రీనివాస్, పసుపులేటి పిచ్చే శ్వరరావు మారాసు రమణ,ఉన్నూరు క్రాంతి,బందారు వంశీ, రామిశెట్టి సుధాకర్,పగిడిపల్లి గిరీష్, విజయలక్ష్మి, సర్దార్ శ్రీను, గోపి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం మనందరి బాధ్యత...



**అక్షరవిజేత,భీమవరం :** అనారోగ్య సమస్యగా మారు తున్న ప్లాస్టిక్ ను నిషేధించడం మనందరి బాధ్యత అని హెూల్ సేల్ ప్లాస్టిక్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ సభ్యులన్నారు. భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై హెూల్ సేల్ ప్లాస్టిక్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సభ్యులు కార్తీక్, ప్రవీణ్, బాలాజీ, తాడి కృష్ణ మాట్లాడుతూ భీమవరంలో ఇప్పటికే ప్లాస్టిక్ ను నిషేధించడం జరిగిందని, రానున్న రోజుల్లో పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేదిస్తారని అన్నారు. బయోలైట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కఠారి దిలీప్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ఎంతో కృషి చేస్తున్నారని, వీరికి మా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని, ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా జిల్లా అంతటా వస్తువులను సరఫరా చేస్తున్నామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, కంతేటీ వెంకటరాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని విస్తృతంగా ప్రచారాలు చేస్తున్నామని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో హెూల్ సేల్ ప్లాస్టిక్ డిస్ట్రిబ్యూ టర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## నలుగురు తలసేమియా వ్యాది గ్రస్తులకు రక్త దానం...





**అక్షరవిజేత,భీమవరం :** తలసేమియా వ్యాది గ్రస్తులకు రక్తదానం చేయడం ప్రాణ దానంతో సమానమని రోటరీ క్లబ్ కోశాధికారి బోండా సుబ్బారావు, ఇన్నర్ వీల్ క్లబ్ సామంతపూడి మణి అన్నారు. భీమవరం ఏఎస్ఆర్ తలసేమియా కేర్ సెంటర్ లోని నలుగురు వ్యాధి గ్రస్థులకు దాతల సహకారంతో రక్తం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ పేదరికంతో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల బాధలు వర్ణతీతమని, అటువంటి వారికి రక్తదానం చేయడం గొప్ప విశేషమని అన్నారు. తలసేమియా వ్యాది వైద్య నిపుణులు డా జి రామకృష్ణంరాజు,డా రాణి చంద్ర,మెడికల్ ఆఫీసర్ దుర్గారావు మాట్లాడుతూ తలసేమియా వ్యాది పుట్టకతోనే వస్తుందని,రక్తహీనత తోనే ఈ వ్యాధి నడుస్తుందని అన్నారు. అల్లూరి సూర్యనారాయణ రాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నలుగురు తలసేమియా వ్యాధి చిన్నారులకు రక్త మార్పిడి చేయడం జరిగిందని,ఒకరికి ప్లేట్ లెట్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.

## వేణుగోపాల స్వామి వారికీ పుష్పార్చన...



**అక్షరవిజేత,భీమవరం :** భీమవరం బంట్రోతు వారి వీధిలోని శ్రీ వేణుగోపాల స్వామి మందిరం లో శ్రీ కృష్ణునికి విశేష పుష్పార్చన నిర్వహించారు. శుక్రవారం హెూలీ పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు కోమ్మ శ్రీనివాస్‌చే ప్రత్యేక పూజలు, మల్లెపూలు, కనకాంబ రాలతో పూలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవంలో పెమ్మసాని









### మంత్రి నారా లోకేష్ గారితో కలిసి దివ్య రథోత్సవంలో పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి

**అక్షర విజేత మంగళగిరి:** శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి రథోత్సవంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారితో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు శుక్రవారం పాల్గొన్నారు. ముందుగా దేవాలయంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లను దర్శించుకున్న పెమ్మసాని గారు ప్రత్యేక పూజలు నిర్వహించి,అర్చకుల చేతుల మీదుగా తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం రథాన్ని లాగేందుకు విచ్చేయగా లోకేష్ గారు, పెమ్మసాని గారిని ప్రజలు సాదరంగా ఆహ్వానించారు. స్వామి వారి దివ్య రథాన్ని లాగేందుకు భక్తులు,ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం నడుమ మంగళగిరి పురవీధులు జన సందోహమయ్యాయి. అర్చకులు స్వామివారి ఉత్సవ విగ్రహాలకు హారతులు పట్టిన అనంతరం దివ్య రథోత్సవం కన్నుల పండుగగా ముందుకు సాగింది. ఈరథోత్సవంలో ప్రజలు భక్తులతో పాటు టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రపంచ కిడ్నీ దినోత్సవం.....

**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం అపోలో వారి అధ్వర్యంలో తుని ఏరియా హాస్పిటల్ లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అవేర్నెస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తుని ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ గంట్ల చిన్నారావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 850 మిలియన్ల కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలియజేశారు. ఈ వ్యాధి ప్రజలకు తెలియకుండానే వ్యాధిగ్రస్తులు ఎక్కువ అవుతున్నారని,మన శరీరంలో అవయవాలను సమూలంగా నాశనం చేసి అనారోగ్యానికి గురికావడానికి ప్రస్తుతం ఉన్నటువంటి ఆహారపు అలవాట్లని, నిద్రలేమి,ఒత్తిడి లోనవ్వడం, షుగర్ వ్యాధి బారిన పడడం వలన కిడ్నీ వ్యాధి బారిన పడి అనేక మంది బాధపడుతున్నారని తెలియజేశారు. తుని ఏరియా ఆసుపత్రిలో రోజుకి 36 నుండి 40 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాల్సిస్ జరుగుతుందని





తెలిపారు. ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలతో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా అన్ని సదుపాయాలు సమకూర్చామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ తటవర్తి రాజా, డయాలసిస్ యజమాని తుని నానాజీ, అపోలో డాక్టర్లు, కిడ్నీ రోగులు, పారామెడికల్ సిబ్బంది, స్థానిక ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఉద్యోగాలంతా సంఘటితం కావాలి...



### ఎస్సీ వేల్ఫేర్ అసోసియేషన్ జిల్లా, మండల నూతన కార్యవర్గం ఎన్నిక...



**అక్షరవిజేత,భీమవరం :** ప్రస్తుత పరిస్థితుల్లో దళిత ఉద్యోగులంతా సంఘటితం కావాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి రత్న ప్రదీప్ అన్నారు. భీమవరం బిఆర్ అంబేద్కర్ భవనంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ, భీమవరం మండల కమిటీ ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు కే రాజ్ కిషోర్ (తహశీల్దార్), సెక్రటరి ఎస్ శ్రీకర్, వైస్ ప్రెసిడెంట్ బి జ్యోతి, ట్రెజరర్ జి కృష్ణ మోహన్, మండల అధ్యక్షులుగా వి రాజేష్ కుమార్, సెక్రటరి కే గౌతమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి రాజేష్, ట్రెజరర్ పి సుదీర్ బాబు సభ్యులను ఎన్నుకున్నారు. ముందుగా అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. రత్న ప్రదీప్ మాట్లాడుతూ దళిత ఉద్యోగాలు ఐక్యంగా ఉండి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఎస్టీ ఎస్సీ ఉద్యోగులను ఈ అసోసియేషన్ లో చేర్చేలా కృషి చేయాలని, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఆర్ రాంబాబు, జి మురళీ కృష్ణ, కే శ్రీనివాస్ రావు, కేసి రాజు, కోనా జోసెఫ్, గంటా సుందర్ కుమార్, ఎస్ సలీం రాజు, జే ఏసు బాబు, పల్సన్, ఎం కాళి, మానస, మహంకాళి, జి జక్రారయ్య, ఏ లలిత కుమారి, డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే ఉన్నత శిఖరాల అందుకోగలరు...





**అక్షరవిజేత,భీమవరం:** చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తేనే ఆత్మవిశ్వాసంతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అందుకోగలరని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ పేర్కొన్నారు. స్థానిక సాగి రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం జరిగిన స్పోర్ట్స్ డే సందర్భంగా ఆయన క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిశాంత్ వర్మ మాట్లాడుతూ తమ కళాశాలలో సెంట్రల్ జోన్ స్థాయి క్రీడా పోటీలు కూడా ఇక్కడే నిర్వహించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. తమ కళాశాల క్రీడాకారులు సౌత్ జోన్, జాతీయస్థాయి ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరచటం కళాశాలకే గర్వకారణంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఉత్తమ ప్రతిభ కనిపించిన వారికి యాజమాన్యం తరఫున ప్రత్యేక మెంటోలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ తమ కళాశాలలో అకాడమిక్ తోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎస్ ఆర్ కె ఆర్ క్రికెట్ కప్ విజేత ఏఐడీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు కప్ ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ చేతుల మీదగా అందించారు. క్రీడల్లో విజేతలతో పాటు వివిధ అకాడమిక్ రంగంలో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందించారు. అక డమిక్ డీన్ డాక్టర్ వి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొ న్నారు. స్పోర్ట్స్ డే ప్రారంభ సూచికంగా పలువురు విద్యార్థులు ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే నృత్యాలతో క్రీడాకారులను ఉత్తేజ పరి చారు. విద్యార్థులు తల్లి దండ్రులు కూడా పాల్గొన్నారు.

# సంపాదనే ధ్యేయంగా ఉద్యమాలలోకి వచ్చిన ప్రజా, కుల ఉద్యమకారులకు వార్నింగ్

### బిఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రేష్



**అక్షర విజేత మంత్రాలయం :**ఆంధ్రప్రదేశ్ బిఎస్ఎస్ రాష్ట్ర కార్యాలయం బుదూరు గ్రామం నందు బిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బోయ విజేయుడు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ..ప్రస్తుతం ప్రజా,కుల ఉద్యమకారులకు ఉద్యమ భావజాలాలు ,రాడికల్ భావాలు,విలువలు ఇవి ఏమీ తెలియకుండా నేను ప్రజాసంఘనాయకుడును,కుల సంఘ నాయకుడును అంటూ వివిధ కుల, ప్రజా సంఘ నాయకులు ఆదోని డివిజన్లో సంపాదనే ధ్యేయంగా, నైతిక విలువలు లేకుండా ప్రజాస్వామ్య భావాలను తుంగలో తొక్కుతున్నారు. అలాంటి నాయకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నాను నేను ఆ కుల సంఘ నాయకుడును నేను ఈ ప్రజా సంఘ నాయకుడును అంటూ రిజిస్ట్రేషన్లు లేకుండా జాతిని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న జాతి, కుల ద్రోహులకు మొదటిసారిగా వార్నింగ్ ఇస్తున్నాను, మీ ధోరణిని మార్చుకోకపోతే మీరు ఎక్కడ అన్యాయం చేస్తూ ఎవరి దగ్గర ఎంత లాబింగ్ చేశారో అనేక విషయాలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్తానని హెచ్చరించారు.నైతిక విలువలు,సాంఘిక విలువలు,ఆర్థిక విలువలు,చారిత్రక విలువలు వివిధ సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు ప్రజా కూల ఉద్యమాల్లో ఉంటే బాగుంటుందని తెలియజేశారు,ఎప్పటికైనా ప్రతిభా ఆధారంగా సంస్థాగత నిర్మాణం చేస్తే మన దేశం బాగుపడుతుందని తెలియజేశారు, నా దగ్గర కుల ఉద్యమకారులు ఎన్నెన్ని తప్పులు చేశారో ఎక్కెడేక్కడ డబ్బులు తీసుకుని లాబింగ్ చేశారో మొత్తం డేటా ఉంది అన్నారు,వారు వారి ధోరణి నీ మార్చుకోకపోతే త్వరలో తోక కత్తరిస్తానని హెచ్చరించారు,అనేకమంది కుల,ప్రజా ఉద్యమకారులు అని చెప్పుకునే వారు మీ విలువలు దిగజా ర్చుకొని అన్యాయంగా బాధితుల పొట్ట కొట్టి లక్షల్లో,కోట్లల్లో సంపాదించుకున్నారు.మీ ధోరణిను మార్చుకొని ప్రజా సంక్షేమం కోసం పని చేస్తే బాగుంటుంది లేకపోతే మీపై త్వరలో ఐటి రిటర్న్ వేస్తానని తెలియజేశారు,నేను ఏ కుల సంఘ నాయకుల ను,ఏ ప్రజా సంఘనాయకులనుఅంటున్నానో వారికి తెలుసని తెలియజేశారు.

# ఎమ్మిగనూరు పట్టణంలో అండర్ డ్రైనేజీ పేరుతో కొత్త వ్యాపారానికి తెరతీసిన మునిసిపల్ కమిషనర్

### గాంధీ నగర్ లో డ్రైనేజీ గుంతల వలన పసిపిల్లల ప్రాణాలకు ముప్పు





**అక్షర విజేత ఎమ్మిగనూరు :**వివరాల్లోకి వెళితే ఎమ్మిగనూరు టౌన్ మున్సిపాల్ పరిధిలో గల గాంధీ నగర్ లో గత 15 రోజుల నుండి ఇరుకుగా ఉండే సిసి రోడ్డులో అండర్ డ్రైనేజీ కోసం త్రవ్వి నేటి వరకు డ్రైనేజ్ పనులు చేయకుండా పబ్లిక్, చిన్నపిల్లలకు, వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్న మున్సిపల్ సిబ్బంది అంటూ కాలనీవాసులు వాపోతున్నారు వీరు చేసే పనులు వలన చిన్న పిల్లలు ఎప్పుడు ప్రాణాలు కోల్పోతారో అంటూ కాలనీవాసులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారు, ఇంత రద్దీగా ఉండే ఏరియాలో హెూమ్ ఓనర్స్ అసోసియేషన్ నుండి ఆమోదాన్ని పొందకుండా హిస్టారీతిలో రోడ్లను తవ్వుతున్నారు, అంతేకాదు పర్యావరణ క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందకుండా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి ఇష్టారీతిగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అండర్ డ్రైనేజీ కోసం చట్ట ప్రకారం యుటిలిటీ మ్యాపింగ్, ట్రాఫిక్ మేనేజ్మెంట్, శబ్ద కాలుష్య నియంత్రణ, దుమ్ము నియంత్రణ, భద్రతా చర్యలు, వ్యర్థాల నిర్వహణ, అత్యవసర సన్నద్ధత, డిజైన్ మరియు ప్లానింగ్, మెటీరియల్ ఎంపిక, డ్రైనేజ్ సిస్టం,రహదారి నిర్మాణం,పబ్లిక్ నోటీస్,కమ్యూనిటీ సమావేశాలు, నివాసా అనుసంధానం ఇవి ఏమి పాటించకుండగా ఇష్టా రీతిలో ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్న కమిషనర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన లో బాగంగా బందోబస్తు విధులలో పాల్గొనే పోలీసు అదికారులుకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ...





### ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం 800 మంది పోలీసు లతో పటిష్ట బందోబస్త్ విధి నిర్వహణలో బాధ్యతా రహిత్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు....... జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్...




**అక్షరవిజేత,భీమవరం:** స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్"కార్యక్రమంలో భాగంగా మార్చ్ 15న శని వారం గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు జిల్లా లోని తణుకు పట్టణం నందు పర్య టించనున్న నేపథ్యంలో బందో బస్తు విధుల నిమిత్తం వచ్చిన పోలీసు ఉన్నతాధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ ఈ రోజు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.బందో బస్తు విధులలో అనుసరిం చాల్సిన విధివిధానాలపై దిశా నిర్ధేశంచేశారు.ముఖ్య మంత్రి జిల్లాకు విచ్చేసింది మొదలు తిరిగి వెళ్లేంత వరకు ఆయా విభాగాలలోలో చేపట్టాల్సిన బందోబస్తు కోసం సెక్టార్ల వారీ గా విభజించారు.అనంతరం జిల్లా ఎస్పీఅద్నాన్ నయీం అస్మి ఐపీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి భద్రత కోసం రూపొందించిన కార్యాచరణ బందోబస్తు ప్రణాళికను మరియు ముఖ్యమంత్రి ప్రయా ణించు రూట్ మ్యాప్ ను ప్రదర్శించి, ఎస్పీ స్వయంగా సంభందిత సెక్టార్ల ఉన్నతా ధికారులు మరియు సిబ్బందికి విడివిడిగా ప్రతీ సెక్టార్ పరిధిలో నిర్వహించాల్సిన విధులు మరియు అనుసరించాల్సిన వ్యూహాలపై క్షుణ్ణంగా వివరించి సెక్టార్ల వారీగా బాధ్యత లు అప్పగించారు. ఇందులో భాగంగా హెలిప్యాడ్,సభా ప్రాంగణం, పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించు ప్రదేశాలు, కాన్వాయ్ ప్రయాణించే రహదారి మార్గ భద్రత మరియు కార్యక్రమం ముగింపు అనంతరం ముఖ్యమంత్రి తిరిగి హెలి ప్యాడ్ చేరుకునే వరకూ పోలీసులు నిర్వహిం చాల్సిన విధుల గురించి పూసగుచ్చి నట్లు వివరించారు.రోప్ పార్టీలు,రూట్ బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్ క్లియరెన్స్ , పార్కింగ్ ప్రాంతాలు, చెక్ పోస్టులు, తది తర సెక్టార్ల అధికారులకు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో సవివరంగా వివరించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా బందోబస్తు విధులు నిర్వహించాలని, ప్రతి ఒక్కరు వారికి కేటాయిం చిన విధులలో ఎటువంటి అలసత్వం వహించకుండా ఉద్యోగాన్ని నిర్వర్తిం చాలని ఎస్పీ పోలీసు ఉన్నతాధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. ముఖ్య మంత్రి పర్యట నకు విచ్చేస్తున్న ప్రజలు, కార్య కర్తలు మరియు ప్రజా నాయకు లు వారి యొక్క వాహనాలను ప్రత్యేకంగా వారికి కేటా యించి న పార్కింగ్ ప్రదేశాలలో మాత్ర మే పార్క్ చేయవలెనని, అదే విధంగా ఈ పర్యటన నిమిత్తం ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలుగ కుండా కొన్ని ప్రాంతాలలో ట్రాఫి క్ మళ్ళింపు ఉంటుందని కావు న ప్రజలు ఇది గమనించి పోలీ సు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్),వి.భీమారావు, భీమ వరం సబ్ డివిజన్ డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్ నరసాపు రంసబ్డివిజన్ డిఎస్పీజి.వేద,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ప్రె అనూషిత వాక్యాలు చేయడం ఇకనైనా మానుకోవాలి ఎస్ సూరిబాబు



**అక్షరవిజేత, కొయ్యూరు :**అల్లూరు జిల్లా చింతపల్లి మండలం మాజీ వైసిపి మండల అధ్యక్షుడు ఎం రవి ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మీద అనూ షిత వాక్యాలు చేయడం అనేది తప్పుడు విషయం గతం లో కూడా ఎమ్మెల్యే కి టికెట్ ఇచ్చే పరిణామంలో కూడా పార్టీని వ్యతిరేకించే విధంగా మీరు మాట్లాడటం జరుగుతోంది.?. అయితే ఈ రోజు అయిన ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక్కసారి అయినా ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి ఉంటే ప్రజల సమస్య లు నీ సమస్య ఏముంది అనేది ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు దృష్టికి తీసుకురాలి కదా ?ఆ సమస్యలను పరిష్కరించి ఉండేవారు ఇప్పుడునువ్వు చెప్పనవసరం ఉండేదే కాదు. అయినా నీ చెంతకు చేరి నీ సమస్యను అడిగే దిశ ఈనాటి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు చేస్తున్నారు గత ఎమ్మెల్యేలు లాగా కాదు తక్షణమే అధికారి తో శుక్రవారం రోజున ఒక ముసలి తాత వచ్చి నాకు రోడ్డు కావాలి బాబు అని అడిగితే ఆయన ముందే జై కి సంబంధిత అధికారి యంత్రంగానికి ఫోన్ చేసి సమస్య పరిష్కార దిశగా అడుగులు వేసే మనస్తత్వం ఎమ్మెల్యేది అది గుర్తుపెట్టుకో రవి ?.ఎవరో పక్క చెప్పిన మాటలు విని మీడియా ముందు ప్రసంగాలు చేయడం కాదు అది గుర్తుంచుకోవాలి నీవు ఏ కార్యక్రమమైనా ప్రతి ఒక్కరి కి 5 మండలాల వైఎస్సార్సీపీ కార్యకర్తలు అందరికీ విషయం వివరిస్తూ వచ్చిన వారిని పార్టీ కార్యాలయం ముందు పలకరిస్తూ వాళ్ళ మంచి చెడ్డలు చూస్తూ పంపిస్తున్నటువంటి ప్రియతమా నాయకులు మన విశ్వేశ్వర రాజు ప్రే అనవసర రాద్ధాంతం వద్దు గతం ఎమ్మెల్యేలు కి ఇప్పటి ఎమ్మెల్యే కి తేడా చూడవయ్యా చూసి మాట్లాడు:జిల్లా కార్యదర్శి సుమర్ల సూరిబాబు తెలిపారు.

## గణితంపై విద్యార్థులు పట్టు సాధించాలి..




**అక్షరవిజేత,భీమవరం :**గణితాన్ని ఇష్టపడి కష్టపడితే విద్యార్థులు ఉన్నత స్థానాలను అదిరోహిస్తారని గణిత ఉపాధ్యాయులు పూడి కోటేశ్వరరావు, రేపాక వెంకన్న బాబు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల వసతి గృహంలో అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించి గణిత ఉపాధ్యాయులను సత్కరించారు.వారు మాట్లాడుతూ గణితమంటే భయపడనవసరం లేదని,శ్రద్ధగా సాధన చేస్తే విద్యార్థులు ఉన్నత శిబిరాలను అదిరోహిస్తారని అన్నారు.
ఏం శ్రీని వాస్ రావు,జే శకుంతల మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే గణితంపై విద్యార్థులు పట్టు సాధించా లని అన్నారు.నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఒక్క గణితంలో పట్టు సాధిస్తే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చునని అన్నారు. అనంతరం నలుగురు గణిత ఉపాధ్యాయులను సత్కరించారు.

## ఈ నెల 15వ తేదీన ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం...



**అక్షరవిజేత,భీమవరం:** ఈ నెల 15వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. గురువారం ఆయన కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్లో కళాశాల వార్షికోత్సవ వివరాలను మీడియాకు వివరించారు.వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగాఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, పాలకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు సాగి ప్రసాదరాజు, సాగి రామకృష్ణ నిశాంత్ వర్మలతో పాటు యాజమాన్య ప్రతినిధులు కూడా హాజరవుతున్నారు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ సాయంత్రం కళాశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ మీట్ కూడా జరుగుతుందన్నారు. అదేవిధంగా 15వ తేదీ శనివారం రాత్రి కళాశాల ప్రాంగణంలో కల్చరల్ మీట్ కూడా జరుగుతుందని పేర్కొన్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఇటీవల కళాశాల విద్యార్థులు సాధించిన విజయాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో అతిధులతో పంచుకోవడం జరుగుతుందని చెప్పారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత,ప్యాపి:**స్థానిక మండల బస్టాండ్ ఆవరణలో జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు క్రిష్టిపాడు చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం జనసైనికులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్థాపించిన రాజకీయ పార్టీ జనసేన నేటితో 12వ వార్షికోత్సవ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు బాణ సంచాలు పేల్చి,కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. క్రిష్టిపాడు చంద్ర మాట్లాడుతూ పిఠాపురంలో జరగబోయే జనసేన జయకేతనం భారీ బహిరంగ సభలో ఉత్సవం జరుగుతుంది.అక్కడికి విచ్చేస్తున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జక్కల చెరువు సురేష్, జక్కల శ్రీను, సుధాకర్,రమేష్,వెంకటరమణ,రంగస్వామి, శేఖర్, ప్రసాద్, కళ్యాణ్ జనసైనికులు పాల్గొన్నారు.

## చీపురు గూడెం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్




**అక్షరవిజేత,.చాట్రాయి:-** ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి బి, మాధవిని సస్పెండ్ చేస్తూ ఏలూరు జిల్లా కలెక్టర్, వెంట్రి సెల్వి ఉత్తర్వులు జారీ చేశారని చాట్రాయి ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. పారిశుద్ధ్య పనుల విషయంలో నిర్లక్ష్యంగా వహించారని ఆరోపణలు రావడంతో విచారణ జరిపిన అనంతరం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపీడీవో తెలిపారు.

## కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో గుమ్మడికాయ నైవేద్యం వెనుక రహస్యమిదే!

**కొత్తకొండ :**కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం తెలంగాణ రాష్ట్రం లోని, హన్మకొండ జిల్లా, హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం, భీమదేవరపల్లి మం డలంలోని కొత్తకొండ గ్రామంలో ఉంది. ఈ ఆలయానికి చాలా విశేషమైన చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడైనా ఆలయాలలో కొబ్బరికా య లను నైవేద్యంగా సమర్పిస్తే, కొత్తకొండ వీర భద్ర స్వామి ఆలయంలో రాచ గుమ్మడి కాॅలను నైవేద్యంగా నివేదిస్తారు. ఎన్నో ప్రత్యే కతలతో, గొప్ప స్థల పురాణంతో కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతుంది.



ఆలయ చరిత్ర ఇదేదక్షయజ్ఞంలో వీరభద్రుడు దక్షుని సంహరించి, ఆపై తపోవనార్ధిగా మారి కొత్తకొండ గుట్టపై తపస్సు చేసి స్వయంభువుగా వెలిశారని చరిత్ర చెప్తుంది. క్రీ.శ 1600వ సంవత్సరం కాలంలో, అంటే కాకతీయుల కాలంలో వంటచెరుకు కోసం ఉల్లిగడ్డ దామెర, కడిపికొండకు చెందిన కొందమంది కుమ్మరులు ఎడ్లబండ్లతో కొత్తకొండ వద్ద ఉన్న కొండపైకి వెళ్లారు. వంటచెరుకు దొరికిన తరువాత అలసి పోయిన కుమ్మరులు నిద్రపోయారు. కాసేపటి తరువాత లేచి చూడగా, ఎడ్లు కనబడ కపోవడంతో రాత్రి అక్కడే పడుకున్నారు.గుట్టపై నుండి క్రిందికి తెచ్చిన ప్రతిష్టించిన కుమ్మ రులుఆ రాత్రి వారికి వీరభద్రుడు కలలో కనిపించి గుట్టపై నుంచి కిందికి దించి అక్కడ ఆలయంలో ప్రతిష్ఠిస్తే వారి ఎడ్లు దొరు కుతాయిని చెప్పారట..గుట్టకింద దూదిఎ ంత్తలలో విగ్రహాన్ని ఉంచి, ఆయనను క్రిందికి తెచ్చి వీరభద్రస్వామిని ప్రతిష్ఠించినట్లు, ఈ క్రమంలో స్వామివారి కాలు విరిగినట్లు స్థాని కులు తెలుపుతుంటారు. అప్పట్లో కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో మహామ్మాయి దేవత ఉండేది. ఆమెను బయట ప్రతిష్టించి వీరభద్ర స్వామిని లోపల ప్రతిష్టించి అప్పటి నుండి పూజలు చేస్తున్నారు.కొత్తకొండ జాతర విశేషాలుకాకతీయుల కాలం నాటి ఈ దేవాలయం రాళ్ళ మధ్య సుందరంగా బంధురంగా నిర్మించబడింది. ఇలాంటి శిలామ యమైన ప్రదేశంలో కూడా కొండపై ఐదు కొలనులు నిత్యం నీటితో నిండి ఉండటం వీరభ్ర దస్వామి మహత్యమే అని గ్రామ ప్రజలు చెప్పుకుంటారు. కాకతీయ రాజుల కాలంలో నిర్మించబడిన ఈ ఆలయం ప్రతి సంవత్సరం జనవరి నెలలో సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి మారిన సంక్రాంతి రోజు ఇక్కడ జాతర జరుగుతుంది.సంక్రాంతి నాడు ఎడ్ల బండ్లతో కుమ్మరుల మొక్కులుకొత్తకొండ జాతర ప్రాధాన ఆకర్షణ సంక్రాంతి రోజున నేటికీ కుమ్మరులు ఎడ్ల బండ్లలో వచ్చి మొదట మొక్కులు సమర్పిస్తారు. ఆ తర్వాతనే మిగతావారు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి సంవత్సరం పుష్య బహుళ పంచమినాడు 10 రోజులపాటు స్వామివారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ప్రతి సంవత్సరం జనవరి 10న వీరభద్రస్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది.

కొత్తకొండ జాతరలో నిత్యం జరిగే కార్యక్రమాలు ఇవే11న గవ్యాతం, నిత్యోపాసన, నిత్యహోమం, నవగ్రహ హోమాలు, 12న బలిహరణ, సూర్యయంత్ర పతిష్టాపన, అరుణ పారాయణం నిర్వహిస్తారు. 13న ఏకాదశి రుద్రహోమం , 14న భోగిపండుగ రోజున చండీహోమం, వేదపారాయణం, 15న బండ్లు తిరుగుట, శత రుద్రాభిషేకం, ఉత్తరాయణ పుణ్యకాల పూజ, 16న నాగవెల్లి, వసం తోత్సవం, 17న గణపతి పూజ, స్వామివారి త్రిశూల స్నానం, 18న అగ్నిగుండాలు అనంతరం స్వామివారి గ్రామ పర్యటన జాతరలో ముఖ్య ఘట్టాలుగా ఉం టాయి.వీరశైవులు ఖడ్గాలు ధరించి జాతర సమయంలో విన్యాసాలుఏటా సంక్రాంతి జాతర సందర్భంగా భక్తులు గండాలు తీరాలని గండదీపం పెడతారు. వీరభద్రునికి వెండి, బంగారంతో చేసిన కోరమీసాలు సమర్పిస్తారు. వీరశై వులు ఖడ్గాలు ధరించి ప్రభలు, బీరభ దపల్లెరం చేస్తారు. స్వామి వారిని వైశ్యులు వారి ఇలవేల్పుగా పూజిస్తారు. ప్రతి శ్రావణ మాసంలో వందలాది మంది భక్తులు స్వామి వారి మాలను ధరించి 27 రోజులు దీక్షలు చేపడతారు.కోరి కొలిచే వారి కొంగు బంగా రంగా వీరభద్రస్వామిఇక్కడి వీరభద్రస్వామికి ప్రత్యేక మహిమలు ఉన్నట్లు భక్తుల చాలా బలంగా నమ్ముతారు. కోరి కొలిచే వారి కొంగు బంగారంగా వీరభద్రస్వామి భక్తులను కరుణిస్తారని చెప్తారు. సంతానం లేనివారు స్వామి వారికి కోరమీసాలు సమర్పించుకుంటే పుత్రసంతానం కలుగుతుందని, కోడెను కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తే చేసిన పాపాలు తొలగిపోయి అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం.పెళ్ళిళ్ళు కానివారు, సంతానం లేనివారు స్వామిని దర్శిస్తే చాలుఈ ఆలయానికి ఒక్క తెలంగాణా రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి, విదేశాల నుండి కూడా భక్తులు వస్తారు. స్వామి వారి మహత్యం తెలిసిన వారు కుజ దోషంతో పెళ్ళిళ్ళు కానివారు, సంతానం లేనివారు ఎక్కువగా ఈ ఆలయానికి వచ్చి వీరభద్రుడికి మొక్కితే వారికి కోరిన కోర్కెలు తప్పక తీరుతాయని చెప్తారు. కోర్కెలు తీరిన వారు స్వామి వారికి మొక్కులు చెల్లిం చుకు ంటారు.గుమ్మడికాయల నైవేద్యం వెనుక రహ స్యం ఇదేఇక్కడ రాచ గుమ్మడికాయ మొక్కులకు చాలాపెద్ద చరిత్రే ఉంది.

## హోలీ వేళ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఆ రంగుల్లో రేషన్ కార్డులు

**హైదరాబాద్:**కొత్త రేషన్ కార్డులపై తెలంగాణ సర్కారు కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉండొచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారితో పాటు ఎగువన ఉన్నవారికి కూడా రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లుగా మంత్రి తెలిపారు. అయితే ఏపీఎల్ వారికి ఇచ్చే రేషన్ కార్డులపై సబ్సిడీతో కూడిన ఎలాంటి రేషన్ సరుకుల సరఫరా ఉండదు. ఏపీఎల్ వారికి సన్నబియ్యాన్ని ఇవ్వాలని భావిస్తున్నా.. బియ్యం సేకరణ ధర, నిర్వహణ ఛార్జీలను కలిపి రేషన్ షాపుల్లో విక్రయించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో ఎవరికీ ఎలాంటి అపోహాలు అవసరం లేదని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఇప్పటికే పింక్ కార్డులు ఉన్న వారికి గ్రీన్ కలర్ కార్డులు, తెల్ల కార్డులు ఉన్న వారికి ట్రై కలర్ కార్డులు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన చేశారు.



అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ప్రస్తుతం ఉన్న తెల్లరేషన్ కార్డులను మూడు రంగుల్లో జారీ చేయాలని, గులాబీ కార్డులను గ్రీన్ కార్డులుగా మార్చాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి ఇచ్చే కార్డులు ప్రస్తుతానికి గుర్తింపు కార్డులుగా మాత్రమే ఉపయోగపడతాయన్నారు. ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే కార్డులపై ఎవరెవరి ఫోటోలు ఉండాలన్నది ప్రస్తుతానికి బయటపెట్టలేమన్నారు.మరో వైపు చిప్ తో కూడి స్మార్ట్ రేషన్ కార్డుల కోసం టెండర్లు ఆహ్వానించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్డుల డిజైన్ పూర్తయిందని.. వచ్చే నెలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. సన్న బియ్యం పంపిణీకి ఇంకా పూర్తి స్థాయిలో సమాయత్తం కాలేదని చెప్పిన మంత్రి ఉత్తమ్.. మే నుంచి బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# ఢిల్లీ కి ఏమాత్రం తగ్గకుండా... ఏపీ లిక్కర్ స్కామ్ లో షాకింగ్ విషయాలు!



**ఢిల్లీ :**దేశ రాజకీయాల్లో ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఏ స్థాయిలో సంచలనంగా మారిందనే సంగతి తెలిసిందే. కేసు హస్తినలో అ యినా.. దక్షిణాది రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర షాకింగ్ పరిణా మాలను తెరపైకి తెచ్చింది. ఈ సమయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు చెబుతోన్న ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారం కూడా హస్తిన స్కామ్ కు ఏమాత్రం తగ్గేలా లేదనే చర్చ తాజాగా తెరపైకి వచ్చింది.అవును... గత ప్రభుత్వ హయాంలో ఏపీలోని లిక్కర్ పాలసీ వల్ల అక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపణలు వినిపించిన వేళ.. కూటమి ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. వైసీపీ మద్యం విధానం వల్ల రాష్ట్రానికి సుమారు రూ.18,860 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేసింది. ఇదే సమయంలో సిట్ ని ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగా... లిక్కర్ పాలసీ వ్యవహారంపై సమగ్ర విచారణ కోసం విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు నేతృత్వంలో మరో ఆరుగురు సభ్యు లతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందన్ని (సిట్) ఏరా ్పటు చేసింది. ఈ సమయంలో పలు కీలక విషయాలు తెరపైకి వస్తున్నాయని తెలుస్తోంది. ఈ సమయంలో విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెను దుమారం రేపాయి.వాస్తవానికి జగన్ హయాంలో అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించేందుకు అంగీకరించినవారికే మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టడం, వారి నుంచి ముడుపులు వసూలు చేయడం వంటి బాధ్యతలు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నిర్వహించేవారనే ఆరోపణలు బలంగా వినిపించేవని అంటారు. ఈ మేరకు సీఐడీ, సిట్ దర్యాప్తుల్లోనూ దీనికి సంబంధించి కీలక ఆధారాలు లభ్యమయ్యాయని అంటున్నారు.ఈ నేపథ్యంలో విజయసా యిరెడ్డి స్పందిస్తూ... లిక్కర్ స్కామ్ లో కర్త, కర్మ, క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని తేల్చి చెప్పేసిన పరిస్థితి అనే చర్చ ఇప్పుడు వైరల్ గా మారింది. దీంతో... లిక్కర్ విషయంలో గత ప్రభుత్వ హయాంలో స్కామ్ జరిగిందనే విషయాన్ని సాయిరెడ్డి చెప్పకనే చెప్పారనే చర్చ బలంగా మొదలైందని చెబుతున్నారు. ఇదే విషయాన్ని మంత్రి అసెంబ్లీలో వివరించారు!బడ్జెట్ పద్దులపై చర్చకు సమాధానం ఇచ్చిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర... దశలవారీగా మద్యపాన నిషేదం చేస్తామని చెప్పిన జగన్ మాట తప్పారని.. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నరని.. దీనిపై విచారణ జరుగుతోందని అన్నారు. మద్యంపై వచ్చే భవిష్యత్ ఆదాయాన్ని 2033 వారకూ తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. మధ్యం ధరల్ని 150 శాతం పెంచారని తెలిపారు.ఈ నేపథ్యంలోనే విజయసాయిరెడ్డి విషయాన్ని ప్రస్థావించారు మంత్రి కొల్లు రవీంద్ర. ఇందులో భాగంగా.. గత ప్రభుత్వంలో ఎలా వసూలు చేశారో.. అవి బాస్ కు ఎలా అందజేశారో.. ఏ1 అయిన ఆనాటి ముఖ్యమంత్రికి దగ్గరగా ఉండే ఏ2 స్పష్టంగా చెప్పారని వివరించారు.

# ‘రంగు పడుద్ది’... హోలీ వేళ సజ్జనార్ మార్క్ వార్నింగ్!

**హైదరాబాద్:**దేశవ్యాప్తంగా హోలీ సంబరాల్లో ప్రజలు మునిగి తేలుతున్నారు. యువత హోలీ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని చెబుతున్నారు. ఈ సమయంలో “రంగు పడుద్ది” అంటూ ఎక్స్ వేదికగా ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి పోస్ట్ దర్శనమిచ్చింది. అనంతరం వైరల్ గా మారింది. ఇంతకూ ఆ పోస్ట్ ఎందుకంటే... “బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తే...” జరిగే పరిణామాలను హెచ్చరిస్తూ!అవును... జూదం ఆడి బాగుపడిన వ్యక్తి ఎవరూ ఉండరని పెద్దలు చెబుతుంటారు. ఎప్పుడూ జూదం ఆడించేవాళ్లే బాగుపడతారు తప్ప.. జూదం ఆడేవాళ్లు కాదని చెబుతుంటారు. వాస్తవానికి ఒకప్పుడు పట్టణాల్లో గుర్రపు పందేలు వంటివి భారీ జూదాలుగా ఉంటే... గ్రామాల్లో పేకాట, గుండాట, కోడి పందేలు వంటివి చాలా కుటుంబాలను రోడ్లపైకి తెచ్చేశాయని చెబుతారు.అయితే ప్రస్తుతం ఈ జూదం రూపం మార్చుకుంది.. ఆన్ లైన్ లో



బెట్టింగ్ యాప్స్ రూపంలో పట్టణాలు, నగరాలు, మెట్రో పాలిటన్లు, గ్రామాలు అనే తారతమ్యాలేమీ లేకుండా ఎన్నో కుటుంబాలను బలితీసుకుంటున్న పరిస్థితి. ఇక ప్రధానంగా ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే ఈ బెట్టింగ్ యాప్ ల సందడి మామూలుగా ఉండదని అంటారు. ఈ సమయంలోనే సజ్జనార్ ఈ విషయాన్ని ఓ క్యాంపెయిన్ లా నడుపుతున్నారు!ప్రధానంగా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు అమాయకపు యువతను లక్ష్యంగా చేసుకొని బెట్టింగ్ యాప్ ల వైపు మళ్లిస్తున్నారనే విషయం సంచలనంగా మారింది. అలాంటి వారి విషయంలో సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ తనదైన శైలిలో బుద్ధి చెబుతున్నారు. ఇలాంటివాటిని ప్రమోట్ చేసే ఇన్ ఫ్లుయెన్సర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు లకు సూచిస్తున్నారు.ఈ క్రమంలో... హోలీ పండుగ సంద ర్భంగా ఎక్స్ వేదికగా వార్నింగ్ ఇచ్చారు ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఇందులో భా గంగా... బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసేవారికి రంగు పడు ద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా అలాంటి వారిని ఎంత ˜మందిని బ్లాక్ చేశారో చెప్పాలంటూ యూజర్లను సజ్జనార్ తన ప్రశ్నించారు.

# ఆశలు ఇంకా ఉన్నాయంటున్న యనమల



**హైదరాబాద్:**తెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్ గా మాజీ మంత్రి యనమల రామక్రిష్ణుడు ఉన్నారు. ఆయన 1983 నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ గా పార్టీలో మేధావి వర్గం ప్రతినిధిగా అన్ని విధాలుగా యనమల కనిపిస్తారు.వీటికి మించి ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితులుగా ఉంటారు. బాబు యనమల మధ్య అరమరికలు లేని స్నేహం ఉంది. బాబు సీఎం అయితే యనమల ఆర్థిక మంత్రిగా పక్కన ఉండాల్సిందే. అయితే ఈ సంప్రదాయం తాజాగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో లేకుండా పోయింది.ఇక యనమల విషయం చూస్తే ఆయన ఇపుడు ఏ చట్ట సభలోనూ సభ్యుడు కారు. తాజాగా అయిదు ఎమ్మెల్సీ సీట్లు శాసనమండలిలో ఖాళీ అయితే అయిదూ భర్తీ అయ్యాయి. అందులో యనమల సీటు కూడా ఉంది. ఆ విధంగా ఆయన ఈ నెలాఖరులో మండలి నుంచి సీనియర్ సభ్యుడిగా పదవీ విరమణ చేయనున్నారుమరి యనమల రాజకీయం ఏ విధంగా సాగుతుంది, ఆయన ఏమి చేయబోతారు అన్నది అందరిలోనూ ఉన్నవే. రాజకీయ వర్గాలలో అయితే యనమలకు మళ్ళీ ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం ఒక పెద్ద చర్చగానే ఉంది. దానికి బదులు యనమలే చెప్పేశారు. అసెంబ్లీ లాబీలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్తు రాజకీయ జీవితం గురించి వివరించారు.తనకు పార్టీ రెండు సార్లు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందని ఆయన గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలియచేశారు. ఇక తాను ఎమ్మెల్సీగా రిటైర్ అయినట్లే అన్నారు. అదే సమయంలో తనకు రాజ్యసభకు వెళ్ళాలని ఉందన్న కోరికను పెద్దాయన బయటపెట్టారు. భవిష్యత్తులో పార్టీ తనకు ఆ అవకాశం ఇస్తే రాజ్యసభ సభ్యుడు అవుతాను అని ఆయన అన్నారు.అది కాదూ కూడదు అనుకుంటే ఇక రాజకీయాల నుంచి పూర్తిగా రిటైర్ అయి విశ్రాంత జీవితం గడుపుతాను అని ఆయన చెప్పారు. పదవీ విరమణ తరువాత ఏమి చేస్తారు అని తనను అడుగుతున్న శ్రేయోభిలాషులు, మిత్రులకు తాను ఇదే చెబుతున్నాను అని ఆయన అన్నారు.ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన రోజున చంద్రబాబు తనకు ఫోన్ చేసి అన్నీ చెప్పారని అభ్యర్థుల ఎంపికను తాను స్వాగతించానని యనమల చెప్పడం విశేషం. ఇదే సందర్భంలో ఆయన మరో కామెంట్ కూడా చేశారు. రాజకీయాలు ప్రస్తుతం చాలా ఖరీదు అయిపోయాయని అన్నారు. అది ప్రజాస్వామ్యానికి మంచివి కానే కాదని అన్నారు.ఇవన్నీ పక్కన పెడితే యనమల ఆశలు రాజ్యసభ సీటు మీద ఉన్నాయని తెలుస్తోంది. 2026లో ఏపీ నుంచి నాలుగు ఎంపీ సీట్లు ఖాళీ అవుతాయి. మరి ఇందులో యనమలకు ఒకటి ఇస్తారా అన్నది చర్చగా ఉంది. టీడీపీలో సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లకు కొత్త వారికి చాన్స్ ఇచ్చే పద్ధతి సాగుతోంది. దాంతో యనమల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయన్నది చూడాలి. ఏది ఏమైనా యనమల అయితే ఈ నెలాఖరు నుంచి ఏ చట్ట సభలోనూ సభ్యుడు కారు అన్నది అయితే రూఢీగా తెలుస్తున్న విషయం.

# బ్రెజిల్ లో ఒంగోలు అవు సందడి మామూలుగా లేదు..

**బ్రెజిల్ :**ఒంగోలు జాతి పశువుల ప్రత్యేకతల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనే సంగతి తెలిసిందే. దేశవిదేశాల్లో ఈ జాతి పశువుల సందడి పీక్స్ లో ఉంటుంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్రెజిల్ మార్కెట్ లో ఒంగోలు జాతీ పశువు రికార్డ్ ధర పలికినట్లు మీడియాలో కథనాలు హల్ చల్ చేస్తున్నాయి. ఇంతకూ ఈ ఆవు ధర ఎంతో తెలుసా?.. అక్షరాలా రూ.41 కోట్లు!అవును... బ్రెజిల్ మార్కెట్ లో ఒంగోలు జాతి ఆవు ధర రూ.41కోట్లు పలకడం ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బ్రెజిల్ లో నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతీ ఆవు (వియాటినా 19 రకం) ఈ అధిక ధరకు అమ్ముడై, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆవుగా రికార్డ్ సృష్టించిందంటూ కథనాలు వచ్చాయి.వివరాల్లోకి వెళ్తే... ఒంగోలు జిల్లా కేంద్రానికి సుమారు 12 కి.మీ. దూరంలోని “కరవది” గ్రామం ఒకప్పుడు ఒంగోలు జాతి పశువులకు పెట్టింది పేరు. 1960ల్లో ఈ



ఊరికి చెందిన పోలవరపు హనుమయ్య.. ఓ బ్రెజిల్ దేశస్తుడికి ఆవును, ఎద్దును అమ్మగా.. వాటి సంతతికి చెందిన ఆవు ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్ లో రికార్డ్ ధర పలికింది.దీంతో... పోలవరపు చెంచురామయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన మాజీ సర్పంచ్ పోలవరపు వెంకట్రామయ్య... తమ గ్రామానికి చెందిన ఆవు వల్ల దేశానికి, రాష్ట్రానికి గొప్ప పేరు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదే సమయంలో... ఇప్పటికే ఆ ఎద్దు వీర్యాన్ని బ్రెజిల్ లో భద్రపరిచారని ఒంగోలుకు చెందిన రైతు, డాక్టర్ చుంచు చెలమయ్య అన్నారు!తెల్లని శరీరం, చూపరులను ఆకట్టుకునే మూపురం, రంకెల్లో రాజసం కలగలిపిన ఈ ఒంగోలు జాతి పశువులు సుమారు 1100 కేజీల బరువుతో బలిష్టంగా ఉంటాయి. ఇవి ఎలాంటి వాతావారణాన్నైనా తట్టుకుంటాయి.. అంత తొందరగా అనారో గ్యానికి గురికావని, చురుగ్గా ఉంటాయని చెబుతు న్నారు.అయితే... ఒకప్పుడు బ్రెజిల్ దేశానికి ఎక్కువగా ఎద్దులను ఎగుమతి చేసిన “కరువది”లోనే ఇప్పుడు ఆ ఎద్దులు ఎక్కువగా లేవని ఆ ఊరికి చెందిన రైతులు వాపోతుండటం గమనార్హం. దీంతో... ఒంగోలు జాతి గిత్తల కోరుతున్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com